వివాదానికి దారి తీస్తున్న సబ్‌స్టేషన్ నిర్మాణం 8లో..

నరసింహుడి సన్నిధిలో భక్తుల రద్దీ.. 7లో..



వ్యవసాయంలో సబ్సిడీ పథకాలకు రాం.. రాం..

- ఆరేళ్లుగా నిలిచిన రాయితీ
- పెరుగుతున్న ధరలతో రైతులపై మోయలేని భారం
- జిల్లాలో ఊపందుకున్న వానాకాలం సాగు పనులు

జగిత్యాల, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ ఉపకరణాలపై రైతుల కు ఇచ్చే రాయితీ పునరుద్ధరణకు ఎదురుచూపులు తప్పడం లేదు. రాయి తీని పునరుద్ధరిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫిబ్రవరి తొలి వారంలో ప్రకటించగా అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతులు ఎన్నో ఆశలతో వానాకాలం పంటలు సాగు చే యడంపై దృష్టి సారించారు. జిల్లా వ్యాప్తంగా రైతులు పొలంబాట ప ట్టారు. పొలాల దున్నకాలు చేపట్టడం, నారు పోయడం, కొన్ని ప్రాంతాల్లో నాట్లు వేయడం వంటి పనులు జరుగుతున్నప్పటికీ వ్యవసాయ ఉప కర ణాలపై రాయితీ కార్యరూపం దాల్చడం లేదు. ప్రత్యామ్నాయ లాభ సాటి పంటలు వేయాలని సూచనలు చేయడం తప్ప రాయితీపై విత్తనాలు, స బ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు అందించే పథకాలు క్రమం గా కనుమరుగవుతున్నాయి. దీంతో రైతుకు సాగు భారంగా మారుతోంది. వ్యవసాయ యంత్ర పరికరాలను సబ్సిడీపై సరఫరా చేయకపోవడం ని రాశకు గురిచేస్తోంది. దాదాపుగా ఆరేళ్లుగా సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీని నిలిపివేశారు.

● వానాకాలం పంటల సాగు ఇలా..

జిల్లా వ్యాప్తంగా సాధారణ సాగు విస్తీర్ణం కంటే అధికంగా వానాకాలం లో పంటల సాగు అవుతుందన్న అంచనాను అధికారులు వేశారు. జిల్లా లో పంటలు సాధారణ సాగు విస్తీర్ణం 3,35,978 ఎకరాలు కాగా ఈ సీజ న్‌లో 4,24,425 ఎకరాలు సాగు చేస్తారని అంచనా వేశారు. జిల్లాలో ప్ర స్తుత వానాకాలం సీజన్‌లో సాధారణ సాగులో కేవలం ముప్పది శాతం మాత్రమే రైతులు వివిధ పంటలు వేశారు. ఈ సీజన్‌లో వరి నాట్లు కేవ లం 47 వేల ఎకరాల్లో మాత్రమే వేశారు. మొక్కజొన్న 15,700 ఎకరాలు, కంది 12 ఎకరాలు, ఆవాలు 15 ఎకరాలు, పసుపు 2,957 ఎకరాలు, చెరుకు 354 ఎకరాల్లో ఇప్పటివరకు పంటలు వేసినట్లు అధికారులు గుర్తించారు.

● పత్తాలేని యంత్ర లక్ష్మి...

రైతులు ఆధునిక వ్యవసాయం చేసేందుకు, సాగులో యాంత్రీకరణ పెంచేందుకు ప్రభుత్వం యంత్రలక్ష్మి పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు సబ్సిడీపై ట్రాక్టరు, రొటోవేటర్లు, నాగళ్లు, పవర్ స్ప్రేలు తదితర యంత్రాలు రాయితీపై అందించేది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం యంత్రలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేసింది. ఆరు సంవత్సరాలుగా ఈ పథకానికి నిధులు కేటాయించడం లేదు. రైతులకు అవసరమైన విత్తనాలపై ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చేది. దీనికి కూడా కోత వి ధించిది. రెండేళ్లుగా కొన్ని విత్తనాలపై సబ్సిడీ పూర్తిగా నిలిపి వేసింది. దీం తో రైతులు పూర్తి ధరతో బహిరంగ మార్కెట్లో విత్తనాలు కొనుగోలు చేస్తు న్నారు. ఫలితంగా జిల్లా రైతులపై రూ. కోట్లలో అదనపు ఆర్థిక భారం ప డుతోంది. 2018 సంవత్సరం నుంచి జిల్లాలో యంత్ర లక్ష్మీ పథకం అమలు ను నిలిపివేశారు. అంతకుముందు ప్రతీ యేటా రూ. కోట్ల నిధులను వె చ్చించి దాదాపుగా వంద మందికిపైగా రైతులకు పలు యంత్ర పరికరా లను పంపిణీ చేశారు.

● అన్నదాతకు తప్పని వడ్డీ కష్టాలు...

పంటలపై తీసుకున్న రుణాలను మార్చి 30 లోగా చెల్లించిన వారిని గతంలో పావలా వడ్డీ మాత్రమే వసూలు చేసే వారు. మిగితా వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేంది. కొన్నేళ్లుగా పావలా వడ్డీని ప్రభుత్వం అందించడం లేదు. దీంతో రైతులకు పంట రుణాలపై వడ్డీ భారం తప్పడం లేదు. జిల్లా లో మామిడి, పసుపు, వరి, మొక్కజొన్న తదితర పంటలు అతివృష్టి, అకా ల వర్షాల కారణంగా దిగుబడులు రాక తీవ్రంగా నష్టపోతున్నారు. వారికి లబ్ధి చేకూర్చేలా ఐదేళ్ల క్రితం వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశపెట్టాయి. పథకం పై రైతులకు అవగాహన లేకపోవడం, పూర్తి స్థాయిలో ప్రచారం లేకపోవ డంతో తక్కువ సంఖ్యలో రైతులు బీమా పథకంలో చేరారు. ఫలితంగా ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోతున్న రైతులు పరిహారానికి నోచుకోవడం లేదు.

ప్రభుత్వం పరికరాలను మంజూరు చేయాల్సి ఉంది

- వాణి, జిల్లా వ్యవసాయ అధికారిణి



రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలను ప్రభుత్వం మంజూరు చేయా ల్సి ఉంది. కొంతకాలంగా సబ్సిడీ యంత్ర పరికరాల పంపిణీ నిలిచిపో యింది. జిల్లాలో రైతులకు అవసరమైన యంత్ర పరికరాల వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి అందిస్తున్నాము. ప్రభుత్వం నిర్ణయం తీసు కుంటే సబ్సిడీపై పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

నేటి నుంచి అమల్లోకి కొత్త చట్టాలు

ఎస్పీ అశోక్ కుమార్



ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాల, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): భారత ప్రభు త్వ నూతన నేర న్యాయ చ ట్టాలు-2023 ఈనెల ఒకటవ తేదీ నుంచి అమలులోకి రా నున్నట్లు ఎస్పీ అశోక్‌కుమా ర్ తెలిపారు. ఆదివారం స్థా నిక విలేకరులకు వివరాలు వెల్లడించారు. కొత్త చట్టాల ద్వారా కేసుల దర్యాప్తులో వే గం, బాధితులకు సత్వర న్యా యం లభిస్తాయన్నారు. అమల్లోకి రానున్న కొత్త చట్టాలు దేశ అంతర్గత భద్రతలో నూతన శకాన్ని ప్రారంభి చను న్నాయని తెలిపారు. కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని, ప్రజలకి మరింత సమ ర్థవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం ఉందన్నా రు. కొత్తగా రూపొందించిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీ, సాక్ష్యా అధి నియం అను మూడు చట్టాలపై జిల్లాలో పోలీసు అధి కారులకు, సిబ్బందికి విడతల వారిగా శిక్షణ కార్యక్రమా లను నిర్వహించామన్నారు. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం, వాడుకలో ఉన్న సాకేంతిక తలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలను చేర్చడం జరిగిందన్నారు.

మహానంది జాతీయ పురస్కారం అందజేత

రాయికల్, జూన్ 30: రాయికల్ పట్టణానికి చెందిన ప్రముఖ వాస్తు, జ్యోతిష్య, పురోహితులు, ప్రభుత్వ ఉపా ధ్యాయుడు బ్రహ్మశ్రీ గట్టుపెల్లి రమేష్ కుమార్ ఆదివారం కరీంనగర్‌లోని కళాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశం లో మహానంది జాతీయ పురస్కారాన్ని అందుకున్నాడు. తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒ రిస్సా, మహారాష్ట్ర) ఆధ్వర్యంలో భారతరత్న పీవీ నర్సిం హరావు జయంత్యు త్సవాలు -2024ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మహానంది జాతీయ పురస్కారాన్ని వా స్తు, జ్యోతిష్యం, పౌరోహిత్యంలో చేస్తున్న విశిష్ట సేవలకు గాను అందుకున్నాడు.

ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వలబోజు

రైతు భరోసాపై అభిప్రాయాన్ని తెలపాలి

జిల్లా వ్యవసాయాధికారి వాణి



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి వాణి

బీర్‌పూర్, జూన్ 30: రైతు భరోసా పథకంపై రైతులు తమ అభిప్రాయా లను తెలియజేయాలని జిల్లా వ్యవసాయధికారి వాణి అన్నారు. ఆదివారం బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యా లయంలో సహకార సంఘం అధ్యక్షులు ముప్పాల రాంచందర్ రావ్ అధ్యక్షతన రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణ కోసం సర్వసభ్య సమావేశాన్ని ఏ ర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడు తూ ఎన్ని ఎరాలకు రైతు భరోసా ఇవ్వాలి, ఏలాంటి భూములకు ఇవ్వాలి అనే అంశాలపై రైతులతో చెర్చించారు. ఎక్కువ మంది రైతులు తెలిపిన అభిప్రా యం మాత్రం సాగు చేసే భూమికే రైతు భరోసా ఇవ్వాలని తెలుపడంతో రై తుల అభిప్రాయం మేరకు సభలో తీర్మాణించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్, సహకారసంఘం అధికారి స్వప్న, మండల వ్యవసాయ అధి కారి అనూష, సంఘం ఉపాధ్యక్షులు కొమురెల్లి, మాజీ అధ్యక్షులు మెరుగు రా జేశం, సంఘం పాలకవర్గం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి

సీఎంకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ

జగిత్యాల, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ని ర్వహిస్తున్న మైనింగ్‌పై తగిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఎ మ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆదివారం లేఖ పంపారు. జగిత్యాల రూరల్ మం డలం నర్సింగాపూర్‌లో సర్వే నంబరు 437, ఇతర భూములలో అక్రమ మైనిం గ్ కొనసాగుతుందన్నారు. ఒక వైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ పరి రక్షణ ప్రధాన బాధ్యతగా, కాలుష్య నివారణకు కృషి చేస్తుండగా మరో వైపు అక్రమార్కులు నిబంధనలకు విరుద్దంగా మైనింగ్ నిర్వహిస్తున్నారని వివరిం చారు. పర్యావరణం, చెట్లతో కూడుకున్నంటువంటి గుట్టలను తవ్వి పర్యావర ణానికి విఘాతం కలిగించేలా జరుగుతున్న పనులపై చర్యలు తీసుకోవాల ని కోరారు. నర్సింగాపూర్ రెవెన్యూ గ్రామ పరిధిలోని పలు స్థలాల్లో ఏక మొత్తం గా అయిదేళ్ల కోసం గుట్టను తవ్వుకోవడానికి అనుమతులు ఇవ్వడం దురదృ ష్టకరమన్నారు. అక్రమ మైనింగ్‌తో గ్రామస్థులు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నారని తెలిపారు. జగిత్యాల సమీపంలోని పలు ప్రాంతాల్లో వరద కాలువ ని ర్మాణ సమయంలో తీసిన మొరం ప్రస్తుతం అందుబాటులో ఉన్నప్పటికీ బీ ఆర్‌ఎస్ సర్కారు హయాంలో గుట్టను త్రవ్వుకునే విదంగా అక్రమంగా మం జూరు చేసిన అనుమతులను రద్దు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకమైన చొరవ చూపి అక్రమ మైనింగ్‌ను రద్దు చేయాలని కోరారు.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



మాట్లాడుతున్న మాజీ మంత్రి ఈశ్వర్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు

జగిత్యాల, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని జగిత్యాలలో ఈనెల ఒకటవ తేదీన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, రాజన్న సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుం ట్ల తారక రామారావు పర్యటనను కార్యకర్తలు విజయవంతం చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ కోరారు. ఆదివారం ప ట్టణంలోని ఎస్సారెస్పీ క్యాంపులో గల బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని పద్మనా యక కల్యాణ మండపంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్న జిల్లా స్థాయి బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రా ష్ట్రంలో బీఆర్‌ఎస్‌కు పునర్వైభవం తీసుకొని రావడమే లక్ష్యంగా కార్యక్రమాలు ని ర్వహిస్తున్నామన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తల సమ్మేళనాన్ని గొప్పగా నిర్వహించ డానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

అధికారం వస్తుంటది...పోతుంటది అని పార్టీ అధికారంలో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని అనుకోవడం హాస్యాస్పదమన్నారు. గతంలో నిర్వహించిన ప్రభు త్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్ర భుత్వం విస్మరిస్తుందన్నారు. ఈ సమావేశంలో జగిత్యాలకు చెందిన పలువురు బీ ఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అండర్-14 క్రికెట్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ



ట్రోఫీతో జ్యోతి స్కూల్ విద్యారులు

జగిత్యాలరూరల్, జూన్ 30 : ఏకలవ్య స్పోర్ట్స్ ఫెడ రేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో గోవాలో నిర్వ హించిన అండర్-14 క్రికెట్ చాంపియన్‌షిప్‌లో జగిత్యా ల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ ఆకాడమీ కి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో ఆరు రాష్ట్రాలు పాల్గొనగా తెలంగాణ రాష్ట్రం మొదటి స్థా నం కైవసం చేసుకుంది. తెలంగాణ రాష్ట్రం ప్రాతినిధ్యం వహించిన క్రికెట్ టీంలో జ్యోతి హైస్కూల్ విద్యార్థులు ఉండడం జిల్లాకే గర్వకారణమని పాఠశాల డైరెక్టర్ బి య్యాల హరిచరణ్‌రావు అన్నారు. విద్యార్థులను పాఠశా ల డైరెక్టర్లు బియ్యాల హరాచరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌ నికరావు, అజిత రజిత అభినందించారు.

ఉచితంగా ఇంజక్షన్ల పంపిణీ

జగిత్యాల, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప లు ప్రభుత్వ ఆసుపత్రిలో హేమోఫిలియా వ్యాధిగ్రస్థుల కు పెద్దపల్లికి చెందిన ఇంటాస్ ఫౌండేషన్ నిర్వాహకు లు ఉచితంగా హేమోఫిలియో ఇంజక్షన్లను పంపిణీ చే శారు. ఈకార్యక్రమంలో సంస్థకు చెందిన ప్రతినిధులు వాసుదేవ్, శ్రీనివాస్, మురళీ కృష్ణ, హరీశ్, మహేశ్, రమే శ్, వర ప్రసాద్, డాక్టర్ రవి పాల్గొన్నారు.

నిరుపయోగంగా గోపాలమిత్ర కేంద్రం

- పూర్తి కాని ప్రహరీ గోడ
- ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతున్న పశువుల యజమానులు



ప్రహరీ లేకుండా ఉన్న గోపాలమిత్ర కేంద్రం

కొడిమ్యాల, జూన్ 30 : మండ లంలోని నల్లగొండ గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో ప్రారంభిం చిన గోపాలమిత్ర కేంద్రం నిరుప యోగంగా మారింది. మండలం లోని నల్లగొండ, తిప్పయ్యపల్లి, చె ప్యాల గ్రామాల పశువులకు చికి త్సలు చేయటానికి 2015కు ముం దు అప్పటి ప్రభుత్వం నాబార్డు నుంచి 7లక్షల 50 వేల రూపాయ లను మంజూరు చేసింది. అనంత రం గోపాలమిత్ర సర్వీస్ సెంటర్ (వెటర్నరీ భవనం)మాజీ ఎమ్మెల్యే శోభ ప్రారంభించారు. కొద్ది రోజులు వెటర్నరీ భవనంలో పశువులకు చికి త్స అందించిన అనంతరం గోపాలమిత్ర సెంట ర్‌కు రావటం లేదని గ్రామస్తులు పలువురు ఆరో పించారు. దీంతో తమ పశువులకు ప్రైవేటు వ్య క్తులతో చికిత్స చేయించు కుంటున్నట్లు తెలిపా రు. గంగాధర, వట్టెంల నుంచి వచ్చిన వ్యక్తి పశు వు ఒక ఇంజెక్షన్ చేయాలంటే వందల రూపా యలు తీసుకొని మా పశువులకు ఇంజెక్షన్ చేస్తు న్నట్లు తెలిపారు. దీంతో తాము ఆర్థికంగా నష్టపో తున్నామని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.

ఇదిలా ఉండగా ప్రహరీ గోడ నిర్మాణానికి అ ప్పటి ప్రభుత్వం లక్ష రూపాయలను మంజూరు చేయగా ప్రహరీ నిర్మాణం అర్ధాంతరంగా నిలిచి పోయింది. పశువుల కోసం నిర్మించిన గోపా లమి త్ర భవనంలో పశు వైద్య సేవలు అందించాలని గ్రామస్థులు సంబంధిత అధికారులను కోరారు.

ఉన్నత అధికారులకు తెలిపాం

పల్లె ప్రసాద్, వెటర్నరీ వైద్యుడు, కొడిమ్యాల



నల్లగొండలోని గోపాలమిత్ర భవనం గురించి ఇప్పటికే ఉన్న తాధికారులకు తెలిపాము. అ యినా ఎటువంటి చర్యలు తీ సుకోలేదదు. గోపాలమిత్ర భ వనం పశు సంవర్ధక శాఖకు అ ప్పగించలేదని ఉన్నతాధికారులు తెలిపారు.

పాఠశాల ఎదుట ఏబీవీపీ నాయకుల ధర్నా



జాబితాపూర్ లో శ్రీ చైతన్య పాఠశాల వద్ద ధర్నా చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

జగిత్యాలరూరల్, జూన్ 30 : జగిత్యాల రూరల్ మండలంలోని జాబి తాపూర్ శ్రీ చైతన్యపాఠశాల విద్యను వ్యాపారం చేస్తోందని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్య దర్శి మల్యాల రాకేష్ ఆరోపించారు. ఆదివారం జగిత్యాల రూరల్ మండలం లోని జాబితాపూర్ శ్రీ చైతన్య పాఠశాల ముందు జగిత్యాల ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రాకేష్ మాట్లాడుతూ పాఠశాలలో ఎలాంటి అను మతులు లేకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేయడంతో పాటుగా, ఇ ష్టానుసారంగా పుస్తకాలను అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సకాలంలో పాఠ్యపుస్తకాలు అందని కారణంగా పేద, మధ్య తరగతి విద్యార్థులు విద్యకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొందని, అలాంటిది డీఈవో ప్రైవేట్ పాఠశాలలకు అమ్ముడుపోయి ప్రయివేట్ యాజమాన్యం ఇస్తున్న టువంటి సొమ్ముకు పుస్తకాలను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కలెక్టర్ స్పం దించి వెంటనే డీఈవోను విధుల నుంచి తొలగించి చట్టరీత్యా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపును రద్దుచేసి యా జమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో ఫుడ్‌పాయిజన్‌కు అవ కాశం ఉండేవిధంగా పప్పుదినుసులు, ఆహారపదార్థాలను విద్యార్థులకు పెట్టి వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న దీనిపై ఇప్పటివరకు అధికారులు స్పందించ కపోవడానికి కారణాలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మనువాడ నందు, జిల్లా హాస్టల్ ఇన్‌చార్జి శ్రీను, జోనల్ ఇన్‌చార్జి ప్రశాంత్, కార్యకర్తలు విఘ్నేష్‌రెడ్డి, దినేష్, విష్ణు పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాలు




ఇల్లంతకుంటలో బోనాలతో మహిళలు, సిరిసిల్లలో బోనమెత్తుకున్న మహిళలు

సిరిసిల్ల టౌన్ జూన్ 30: వర్షాలు సమృద్ధిగా కురిపించు.. పిల్లాపాపలను సల్లంగా చూడు పోచమ్మ తల్లి అంటూ మహిళలు బోనం ఎత్తుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం 15వ వార్డు కౌన్సిలర్ ఆకునూరి విజయనిర్మల బాలరాజు ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. వార్డు మహిళలు అంబేద్కర్ చౌరస్తా నుండి పోచమ్మ దేవాలయం వరకు బోనాలు ఎత్తుకొని దేవాలయంలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, వార్డు నాయకులు, మహిళలు యువకులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోణాలను ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుల్లు, శివసత్తుల పూనకాల మధ్య మహిళలు బోనాలు ఎత్తుకొని ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా సకాలంలో వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నట్లు సంఘ నాయకులు తెలిపారు.

● వడుకాపూర్‌లో మడేలేశ్వరస్వామి బోనాలు..

జూలపల్లి: మండలంలోని వడుకాపూర్‌లో ఆదివారం రజక కులస్థుల ఆధ్వర్యంలో వారి ఆరాధ్యదైవమైన మడేలేశ్వరస్వామి బోనాల వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మడేలేశ్వరస్వామి వేడుకలను పురస్కరించుకుని మహిళలు ఉపవాస దీక్షలతో స్వామి వారికి నైవేద్యం సమర్పించేందుకు డప్పుచప్పుల్ల మధ్య బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లారు. ఆయలయంలో స్వామివారికి బెల్లం సాకం, నైవేద్యం, సమర్పించి తమ పిల్లాపాపలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. వైస్ ఎంపీపీ మొగురం రమేష్, మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింహయాదవ్ పాల్గొని బోనాలతో ఆలయానికి తరలివెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో రజక కుల నాయకులు ఎర్రోల్ల రాములు, కూనరాజుల లచ్చన్న, కూనరాజుల రాజన్న, కూనరాజుల శంకరయ్య, మల్లయ్య, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



వడుకాపూర్‌లో..

రోడ్డుపైనే మురుగు నీరు.. ఇళ్లలోకి విషపురుగులు

- ఇబ్బందిపడుతున్న ప్రజలు - భయాందోళనలో కాలనీవాసులు




మల్లాపూర్‌లో రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు నీటిలో నుంచి నడుచుకుంటు వెళుతున్న స్థానికులు, పేరుకుపోయిన మురుగు

తిమ్మాపూర్, జూన్ 30: మండలంలోని మల్లాపూర్ గ్రామంలోని 5వ వార్డులో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్రామం ప్రారంభం నుంచి శివారు గుట్ట ప్రాంతం వరకు డ్రైనేజీని నిర్మించారు. అయితే గత పాలకుల అధికారుల సహాయంతో స్థానికంగా ఉన్న కొంత వ్యవసాయ భూమిని కొందరు ప్లాట్లుగా చేసి ఎలాంటి నాలా అనుమతులు లేకుండానే విక్రయించారు. అనంతరం ప్లాట్లను కొనుగోలు చేసిన వారు అందులో ఇళ్లను నిర్మించుకుంటున్నారు. ఈ క్రమంలో కొనుగోలు చేసిన ప్లాట్లు రోడ్డుకు చాలా లోతుగా ఉండటంతో రోడ్డుకు ఎత్తుగా మట్టితో పూడ్చుతున్నారు. గతంలో మురుగు నీరు అంతా ఓ ఖాళీ ప్రదేశానికి తరలించేవారు. అయితే ప్రస్తుతం ఇళ్ల నిర్మించుకోవడంతో మురుగు నీరు బయటకు వెళ్లకుండా అడ్డుగా మట్టి పడటంతో రోడ్ల మీద ప్రవహిస్తున్నాయి, దీనికి తోడు ఇప్పుడు వర్షాలు కూడా కురుస్తుండటంతో మురుగు నీరు, వర్షం నీరు కలిసి రోడ్ల మీద నుండి ప్రవహించడమే కాకుండా ఇళ్లలోని వచ్చి చేరుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. నెలల తరబడి నీరు నిలిచి ఉండటంతో స్థానికంగా దుర్గంధం, దోమల కారణంగా విషజ్వరాలు వస్తున్నాయని అంటున్నారు. అంతేకాకుండా ఇళ్లలోని విష క్రిమికీటకాలు, చెత్త ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయని భయంతో కాలం వెళ్లదీస్తున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు. దీనిపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నోసార్లు విన్నవించినా పట్టించుకునే వారే లేరని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఐదో వార్డులో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు, వర్షపు నీరు

అధికారులు పట్టించుకోవడం లేదు

- హరికృష్ణ, మల్లాపూర్ గ్రామం



మల్లాపూర్‌లోని ఐదో వార్డులో ఉన్న సమస్యలపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. వ్యవసాయ భూమిని ఎలాంటి నాలా పర్మిషన్ లేకుండానే విక్రయించి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు. ఆ ప్లాట్లు రోడ్లకు లోతుగా ఉండటం వల్ల కిందికి మురికి నీరు వెళ్లకుండా నిలిచిపోయి రోడ్ల పైకి, ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం అయింది. మురికి కాలువ నీరు, వర్షపు నీరు కలిసి ఇళ్లలోకి వస్తున్నాయి. పాములు, కప్పలు, చెత్త ఇళ్లలోకి చేరి దుర్గంధం, దోమలతో ఉండలేకపోతున్నాం. అధికారులకు చాలాసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలి.

ముదిరిన పోడుభూమి వివాదం

- ఇరువర్గాల మధ్య ఘర్షణ

వీర్నపల్లి, జూన్ 30: పోడు భూముల వివాదం ఇరువర్గాల గిరిజనుల మధ్య ఘర్షణకు దారితీసింది. ఇరువర్గాలు కర్రలతో, రాళ్లతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోగా తలలు పగిలి ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన వీర్నపల్లి మండలం భూక్యతండా పరిధిలోని రాసిగుట్ట తండా అటవీ భూముల్లో ఆదివారం సాయంత్రం జరిగింది. అదే గ్రామానికి చెందిన భూక్య సరియా నాలుగెకరాలు, లకావత్ వసంత్ 1.20 ఎకరాలు సాగు చేసుకుంటున్నారు. గత ప్రభుత్వం వీరికి పోడు పట్టాలను అందించింది. ఇద్దరికి సరిహద్దు విషయంలో కొంతకాలంగా గొడవలు జరుగుతుండగా గ్రామస్థులు హద్దులను చూపించినా వివాదం సద్దుమనగలేదు. ఆదివారం లకావత్ వసంత్ ఆయన కుమారులు రవి, తిరుపతి, భూక్య సరియా ఆయన కుమారుడు నవీన్, తమ్ముడు మోహన్ సాగు చేసుకుంటున్న భూముల వద్దకు వెళ్లి హద్దుల విషయంలో మాటమాట పెరగడంతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. దాడిలో వసంత్, తిరుపతి, నవీన్ తీవ్రంగా గాయపడ్డారు. ఇరువర్గాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకోవడంతో చికిత్స నిమిత్తం పోలీసులు ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాల నుంచి ఘటనపై ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ రమేష్ తెలిపారు.

దుర్గామాత ఆలయంలో చోరీ



జాగిలాలతో తనిఖీలు చేస్తున్న పోలీసులు

చందుర్తి, జూన్ 30: చందుర్తి మండల కేంద్రం శివారులోని నవరత్నాల దుర్గామాత ఆలయంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. గ్రామస్థుల కథనం ప్రకారం.. ఆలయ పూజారి మురళి రోజు మాదిరిగానే ఉదయం ఆలయం వద్దకు వెళ్లగా ఆలయం తాళం పగలగొట్టి ఉంది. వెంటనే పూజారి ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించారు. కమిటీ సభ్యులు వచ్చి ఆలయంలోకి వెళ్లి చూడగా దుర్గామాతపై ఉండవలసిన పావు తులం పుస్తెలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు జాగిలాలతో చుట్టుపక్కల గాలింపు చేపట్టారు. ఈ సంఘటనపై విచారణ జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎట్టకేలకు 'సూరమ్మ' పనులు ప్రారంభం

● రు. 80 కోట్లు విడుదల చేసిన సర్కారు

● మత్తడి, తూముల పనులు వేగవంతం





పనులు పరిశీలిస్తున్న అధికారులు, కొనసాగుతున్న కట్ట నిర్మాణ పనులు

కథలాపూర్‌, జూన్‌ 30: అధికార, ప్రతిపక్షాల మధ్య గడిచిన పదేళ్ల నుంచి హోరాహోరీగా సాగిన వాదనలు, నిరసనల నేపథ్యంలో ఎట్టకేలకు సూరమ్మ చెరువు ప్రాజెక్ట్‌ పనులు ప్రారంభమయ్యాయి. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్‌ సర్కారు 80 కోట్ల రూపాయలు విడుదల చేసిన క్రమంలో కాంట్రాక్టర్‌ ముందుకు రావడం వల్ల పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఏళ్ళ తరబడి పనులు పెండింగ్‌లో పడిపోగా ప్రస్తుతం కొనసాగుతున్న పనులతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

● ముమ్మరమైన మత్తడి, తూముల పనులు..

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ స్టేజ్‌ 1, ఫేజ్‌ 2 లో భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్‌ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం రు. 1,688 కోట్లతో ప్యాకేజీ కింద పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ నుంచి సూరమ్మ చెరువును పంపింగ్‌ ద్వారా నింపాలని ప్రణాళికలు రూపొందించి పనులు ప్రారంభించారు. తెలంగాణ ఏర్పడ్డ అనంతరం నిధుల కొరత కారణంగా పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

ఈ ప్యాకేజీ పనులను ఐవీఆర్‌సీఈఎల్‌, ఎస్‌ఈడబ్ల్యు, నవయుగ కంపెనీలు సంయుక్తంగా చేపడుతున్నాయి. సూరమ్మ ప్రాజెక్ట్‌కు సంబంధించి సబ్‌కాంట్రాక్టర్‌ పనులు చేపడుతుండగా నిధుల కేటాయింపులో విపరీత జాప్యం వల్ల పనులను అర్ధాంతరంగా నిలిపివేశాడు. దీంతో అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ మరో వైపు బీజేపీ శ్రేణులు రకరకాల నిరసనలు చేపట్టారు. మేడిపల్లి, భీమారం, కథలాపూర్‌ మండలాల వరప్రదాయినిగా ఉన్న ఈ ప్రాజెక్ట్‌లో నీరు నిల్వ ఉంటే 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోరుట్ల దాకా భూగర్భ జలాలు వృద్ధి చెందడానికి అవకాశం ఉంది. ప్రతీ అసెంబ్లీ, పార్లమెంట్‌ ఎన్నికల్లో సూరమ్మ చెరువు ఓ ప్రచారాస్త్రంగా ఉండేది. తమ ప్రభుత్వం రాగానే పనులు ప్రారంభించేలా చేస్తానని ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌ ఆది శ్రీనివాస్‌ హామీ ఇవ్వగా పెండింగ్‌లో ఉన్న రు. 80 కోట్ల నిధులను విడుదల చేయించడంలో సఫలీకృతులయ్యారు.

85 మీటర్ల మేర మత్తడి, పాత తూము తొలగించి మరమ్మతుతో పాటు మరో తూము కొత్తగా నిర్మాణం చేపడుతున్నారు. సూరమ్మ చెరువు గత ఏడాది వర్షాలకు పుష్కలంగా నిండినప్పటికీ మత్తడి కోతకు గురై నీరంతా వృధాగా పోయింది.

● పనులు నిరంతరం కొనసాగిస్తున్నాం..

కార్తీక్‌, ఏఈ ఇరిగేషన్‌



ఉన్నతాధికారుల నుంచి పనులు నిరంతరం కొనసాగించాలని ఆదేశాలు రావడంతో పని ప్రదేశం వద్దే ఉండి నిరంతరం పనులు చేపడుతున్నాం. మత్తడి, తూముల నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతు న్నాయి. కుడి, ఎడమ కాలువల నిర్మాణ పనులను వెన్నా కంపెనీ సుమారు రు. 199 కోట్లతో దక్కించుకుంది. 524 ఎకరాల మేర రైతులు భూములు కోల్పోతున్నారు. నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియ పూర్తయితే ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉంది.

చట్టవ్యతిరేకంగా శిశువును దత్తత తీసుకున్న దంపతులు

- శిశుగృహకు శిశువు తరలింపు, కేసు నమోదు

కరీంనగర్‌ క్రైం, జూన్‌ 30: నిబంధనలకు విరుద్ధంగా కేవలం నోటరీ చేయించుకుని ఒక శిశువును దత్తత తీసుకున్న విషయంపై కరీంనగర్‌ రెండో ఠాణా పోలీసులు కేసు నమోదు చేసి, ఆ శిశువును స్వాధీనం చేసుకుని సంరక్షణార్థం కరీంనగర్‌ శిశుగృహకు తరలించారు. బాలల సంరక్షణ సమితి అధికారులు, కరీంనగర్‌ రెండో ఠాణా సీఐ విజయ్‌కుమార్‌ తెలిపిన వివరాల ప్రకారం సంతానం లేనివారు ఎవరైనా జిల్లా బాలల సంరక్షణ సమితికి దరఖాస్తు చేసుకుని ఆ శాఖ ద్వారా పిల్లలను దత్తత తీసుకోవాల్సి ఉంటుంది. ఆ నిబంధనలు పాటించకుండా కరీంనగర్‌లోని హరిహరనగర్‌కు చెందిన ప్రైవేట్‌ ఉపాధ్యాయ దంపతులు వారికి సంతానం లేకపోవటంతో మాతాశిశు ఆసుపత్రిలో జన్మించిన 14 రోజుల శిశువును ఇద్దరు మధ్యవర్తుల సహకారంతో తల్లిదండ్రులతో నోటరీ రాయించుకుని దత్తత తీసుకున్నారు. దీనిపై బాలల సంరక్షణ సమితికి ఫిర్యాదు రాగా అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కరీంనగర్‌కు చెందిన ఒడ్డెపల్లి ఆంజనేయులు భార్య గొంటి మౌనికకు జనవరి 31న కరీంనగర్‌ మాతాశిశు ఆసుపత్రిలో ఆడ శిశువు జన్మించింది. అయితే ఆ శిశువును పోషించే స్తోమత లేదని మాతాశిశు ఆసుపత్రిలోని సెక్యూరిటీగార్డు కక్కర్ల పర్శరాంకు శిశువు తండ్రి తెలిపాడు. ఈ విషయం పర్శరాం అతని స్నేహితుడు చెరుకు రవీందర్‌రెడ్డికి తెలపగా అతడి బావ అయిన లింగాల రాజిరెడ్డి దంపతులకు చెప్పాడు. ఆ శిశువును తాము దత్తత తీసుకుంటామని మధ్యవర్తులు పర్శరాం, రవీందర్‌రెడ్డిలకు తెలపటంతో వారు శిశువు తండ్రి ఆంజనేయులుతో మాట్లాడి అడ్వకేట్‌ వద్ద నోటరీ రాయించుకుని శిశువును దత్తత తీసుకున్నారు. కొద్ది నెలల తరువాత ఆంజనేయులు తన కూతురు తనకే కావాలని మధ్యవర్తులను అడగడంతో ఈ విషయం బయటకు పొక్కి బాలల సంరక్షణ సమితికి ఫిర్యాదు అందింది. ఈ నెల 29న బాలల సంరక్షణ సమితి అధికారులు శిశువు దత్తత తీసుకున్న దంపతుల వద్దకు వెళ్లి విచారణ జరపగా తాము నోటరీ ద్వారా దత్తత తీసుకున్నామని తెలిపారు. శిశువు దత్తత అనేది నోటరీ ద్వారా చెల్లదని ఆ శిశువును ఆదివారం కరీంనగర్‌ రెండో ఠాణాకు తీసుకువచ్చారు. శిశువును సంరక్షణార్థం శిశుగృహకు తరలిస్తామని సీఐ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా శిశువును దత్తత తీసుకున్న రవిందర్‌, దత్తత ఇచ్చిన దంపతులు, మధ్యవర్తులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని సీఐ విజయ్‌కుమార్‌ తెలిపారు. కాగా ఆంజనేయులు తన 14 రోజుల కూతురును దత్తత ఇచ్చేందుకు కొంత మొత్తం డబ్బులు తీసుకున్నట్లు సమచారం. మళ్లీ మరికొన్ని డబ్బులు కావాలని మధ్యవర్తులకు ఫోన్‌ చేసి వేధిస్తుండటంతో వారు బాలల సంరక్షణాధికారులకు ఫోన్‌ చేసి విషయం తెలిపారని తెలిసింది.

రాజన్న ఆలయ ఇన్‌చార్జి ఈవోగా వినోద్‌రెడ్డి

వేములవాడ కల్చరల్‌, జూన్‌ 30: వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయ ఇన్‌చార్జి ఈవోగా వినోద్‌రెడ్డిని నియమిస్తూ ఆదివారం దేవదాయశాఖ కమిషనర్‌ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్‌చార్జి ఈవోగా పని చేసిన ఆర్‌జేసీ రామకృష్ణ ఆదివారం వరకు విధులు నిర్వర్తించి రిలీవ్‌పై వెళ్లారు. సికింద్రాబాద్‌ గణేష్‌ దేవాలయం ఈవోగా విధులు నిర్వర్తిస్తున్న వినోద్‌రెడ్డిని ప్రస్తుతం రాజన్న ఆలయ ఈవోగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

బైక్‌ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

శంకరపట్నం, జూన్‌ 30: మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో ఆదివారం బైక్‌ ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు మండలంలోని రాజాపూర్‌ గ్రామానికి చెందిన తొట్ల రాజయ్య ఆముదాలపల్లి వారసంతకు కూరగాయల కోసం వెళ్లాడు. ఆముదాలపల్లి క్రాస్‌ వద్ద రోడ్డు పక్కకు నిల్చుని ఉన్న రాజయ్యను వీణవంక నుంచి కేశవపట్నం వైపు వెళ్తున్న బైక్‌ ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన రాజయ్యను 108 వాహనంలో హుజూరాబాద్‌ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

అదుపు తప్పి ఆటో బోల్తా: వృద్ధురాలి మృతి

- ఏడుగురు ప్రయాణికులకు తీవ్రగాయాలు



బోల్తాపడిన ఆటో, ఇన్‌సెట్‌లో చంద్రవ్వ మృతదేహం

ఎల్లారెడ్డిపేట, జూన్‌ 30: ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట లో ప్రయాణికులతో వెళుతున్న ఆటో ఆదివారం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన వృద్ధురాలు బొడ్డు చంద్రవ్వ (60) మృతి చెందింది. ఆటోలో ప్రయాణిస్తున్న రాజన్నపేట, అల్మాస్‌పూర్‌ వాసులు ముక్క లక్ష్మి, నమిలికొండ లావణ్య, శివరాత్రి ఇందు, స్వప్న, వాహన డ్రైవర్‌ బత్తుల రవితో పాటు మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. మరో ఏడుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు.. మండలంలోని గొల్లపల్లి గ్రామం నుంచి 15 మంది ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకుని డ్రైవర్‌ బత్తుల రవి అల్మాస్‌పూర్‌ వైపునకు బయలుదేరాడు. రాజన్నపేట గ్రామంలో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన బొడ్డు చంద్రవ్వ, రాజన్నపేటలోని తన బంధువు ముక్క లక్ష్మితో కలిసి రాజన్నపేటకు ఆటోలో వెళుతున్నారు. ఒక్కసారిగా ఆటో బోల్తా పడడంతో అందులో ప్రయాణిస్తున్న చంద్రవ్వ, లక్ష్మి, లావణ్య, ఇందు, స్వప్న, వాహన డ్రైవర్‌ రవితో పాటు మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తున్న క్రమంలో చంద్రవ్వ చనిపోయింది. లక్ష్మి, లావణ్య, ఇందు, స్వప్న, రవితో పాటు మరో ఇద్దరు చికిత్స పొందుతున్నారు. ఆటో డ్రైవర్‌ బత్తుల రవి మద్యం మత్తులో వాహనాన్ని అతి వేగంగా నడపడంతో ప్రమాదం చోటు చేసుకుందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని వివరించారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆసుపత్రికి చేరుకున్నారు. గాయాలపాలైన వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. క్షతగాత్రులను పరామర్శించారు.

తహసీల్దార్‌, మరో ఇద్దరిపై చీటింగ్‌ కేసు నమోదు

పెద్దపల్లి రూరల్‌, జూన్‌ 30: ఓ భూమి విషయంలో ఒక తహసీల్దార్‌తో పాటు మరో ఇద్దరిపై చీటింగ్‌, ఫోర్జరీ కేసు నమోదు అయింది. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్‌ గ్రామ మాజీ సర్పంచ్‌ గర్రెపల్లి విశ్వనాథంకు చెందిన సర్వే నెంబర్‌ 669లో గల 6 గుంటల భూమిని గ్రామానికి చెందిన మిట్టపల్లి వెంకటేషం, కారుపాకల సంపత్‌ కుమార్‌ పేరున కార్యాలయ ఇన్‌వార్డ్‌ నెంబర్‌ ఫైల్‌ ప్రాసెస్‌ లేకుండానే అక్రమంగా 2011-12లో అప్పటి తహసీల్దార్‌ పట్టా చేశారని కోర్టును బాధితుడు ఆశ్రయించాడు. విచారణ అనంతరం కోర్టు ఆదేశాల మేరకు ముగ్గురుపై పెద్దపల్లి పోలీస్‌ స్టేషన్‌లో సెక్షన్‌ ఐపీసీ 420, 468, 471, క్రైం నంబర్‌ 277/2024 పెద్దపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటివరకు పెద్దపల్లి మండలంలో ఫోర్జరి, చీటింగ్‌ కేసు సంబంధించిన విషయాల్లో అధికారులపై కేసు నమోదు అయిన దాఖలాలు లేవు. కోర్టును ఆశ్రయించడం వల్ల తగిన న్యాయం జరిగిందని బాధితుడు హర్షం వ్యక్తం చేశాడు.

తహసీల్దార్‌, 12 మందిపై అట్రాసిటీ కేసు నమోదు

పెద్దపల్లి రూరల్‌, జూన్‌ 30: ఓ భూమి విషయంలో తహసీల్దార్‌తోపాటు మరో 12 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఫోర్జరీ, చీటింగ్‌ కేసు నమోదు అయింది. మండలంలోని పెద్దబొంకూర్‌ గ్రామ పంచాయతీ పరిధిలో చిన్నకల్వల గ్రామానికి చెందిన కలువల శంకర్‌కు సర్వే నంబర్‌ 478/డి లో ఎకరం ఐదు గుంటల భూమి ఉంది. అయితే ఆ భూమిలో నుంచి ఎనిమిది గుంటల భూమిని కల్వల శంకరయ్య పేరును ఇన్‌వార్డు నంబర్‌ ఫైల్‌ లేకుండానే అక్రమంగా తహసీల్దార్‌ పట్టా చేశారని బాధితుడు కలువల శంకర్‌ పేర్కొన్నాడు. పలుమార్లు కలెక్టర్‌ కార్యాలయం, పోలీస్‌ స్టేషన్‌ల చుట్టూ తిరిగిన న్యాయం జరగక పోవడంతో కోర్టును ఆశ్రయించినట్లు శంకర్‌ తెలిపారు. కోర్టు తీర్పునివ్వడంతో పెద్దపల్లి పోలీస్‌ స్టేషన్‌లో తహసీల్దార్‌తో పాటు మరో 12 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి, ఫోర్జరీ, చీటింగ్‌ కేసు నమోదు అయినట్లు బాధితుడు శంకర్‌ తెలిపారు.

బైక్‌ పైనుంచి పడి యువకుడికి తీవ్ర గాయాలు

కాల్వశ్రీరాంపూర్‌, జూన్‌ 30: బైక్‌పై నుంచి పడి యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని గంగారం గ్రామశివారులో జరిగింది. ఆదివారం పెద్దపెల్లి మండలం మారేడుగొండకు చెందిన కమటం రమేష్‌(26) కాల్వ శ్రీరాంపూర్‌ నుండి మారేడుగొండకు బైక్‌పై వెళుతుండగా గంగారం గ్రామ శివారులో మూలమలుపు వద్ద బైక్‌ అదుపు తప్పి పడిపోయాడు. దీంతో రమేష్‌ తలకు తీవ్ర గాయాలైనాయి. సంఘటనా స్థలానికి వెళ్ళిన పోలీసులు ఈ విషయంపై కేసు నమోదు చేసుకొని చావు బతుకుల్లో ఉన్న రమేష్‌ను 108 ద్వారా మెరుగైన వైద్యం కోసం పెద్దపెల్లికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

కానిస్టేబుల్‌ విధులకు ఆటంకం కల్పించిన వ్యక్తి అరెస్ట్‌

- ఎస్పీ అఖిల్‌ మహాజన్‌

సిరిసిల్ల క్రైం, జూన్‌ 30: పోలీస్‌ కానిస్టేబుల్‌ విధులకు ఆటంకం కల్పించడమే కాకుండా దాడికి పాల్పడిన ముస్తాబాద్‌ మండలంలోని నామాపూర్‌ తండాకు చెందిన భూక్య గురుబాబు (30) అనే వ్యక్తిని ఆదివారం అరెస్ట్‌ చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్పీ అఖిల్‌ మహాజన్‌ ఒక ప్రటనలో తెలిపారు. నిందితునిపై గతంలో వివిధ పోలీస్‌స్టేషన్‌లలో 21 కేసులతో పాటు ఒక మర్డర్‌ కేసు ఉండడంతో రౌడీ షీట్‌ ఓపెన్‌ చేశామన్నారు. ఈనెల 26న రాత్రి రామలక్ష్మణపల్లి గ్రామ శివారులోని మానేరువాగులో బాబుకు చెందిన ట్రాక్టర్‌లో డ్రైవర్‌ ప్రశాంత్‌ ఇసుక నింపుకొని దుబ్బాక వైపు వెలుతున్నాడు. ఈ క్రమంలో నామాపూర్‌చెరువు కట్టపై పోలీసులు ఆ ట్రాక్టర్‌ను పట్టుకోగా ట్రాక్టర్‌ యజమాని బాబు అక్కడికి చేరుకొని మళ్లీ ట్రాక్టర్‌ సీజ్‌చేస్తారని వెంటనే ట్రాక్టర్‌ను డ్రైవర్‌ వద్ద నుంచి తీసుకొని తన ట్రాక్టర్‌కు అడ్డురావదడ్డని హెచ్చరిస్తూ విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌ సత్యనారాయణను గాయపరిచి పారిపోయినట్లు ఎస్పీ తెలిపారు. అప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్న బాబును నామాపూర్‌ శివారులో అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఇతనిపై ముస్తాబాద్‌ పోలీస్‌స్టేషన్‌లో 14 కేసులు, తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, వేములవాడ టౌన్‌, గంభీరావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఒక కేసు, సిద్దిపేట జిల్లా దుబ్బాక పోలీస్‌స్టేషన్‌ పరిధిలో మూడు కేసులతో పాటు ఒక మర్డర్‌ కేసులో రౌడీ షీట్‌ ఓపెన్‌ చేశామని ఆయన తెలిపారు.

బావిలో పడిన పిల్లిని రక్షించిన అగ్నిమాపక సిబ్బంది

సిరిసిల్ల క్రైం, జూన్‌ 30: సిరిసిల్ల పట్టణంలోని శివాలయం సమీపంలో గల ఓ ఇంట్లోని చేదబావిలో పిల్లి పడింది. పిల్లిని రక్షించుమని ఇంటి యజమాని మోహనమూర్తి ఫైర్‌ అధికారులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే వచ్చిన అగ్నిమాపక సిబ్బంది బావిలో పడిన పిల్లిని బయటకు తీసి కాపాడారు. రెస్క్యూ చేసిన అగ్నిమాపక సిబ్బందికి ఇంటి యజమాని కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి



పెగడపల్లి, జూన్‌ 30 : పెగడపల్లి మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన ముంజ రాజు (31) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముంజ రాజు ఈ నెల 26న బతికెపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం కరీంనగర్‌ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడు రాజు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు.

కొండ చిలువ కలకలం

● భయాందోళనలో ప్రజలు

శంకరపట్నం, జూన్‌ 30: శంకరపట్నం మండలంలోని కాచాపూర్‌లో ఆదివారం ఇళ్ల మధ్య కొండ చిలువ కలకలం రేపింది. కాచాపూర్‌ గ్రామంలోని హనుమాన్‌ దేవాలయ సమీపంలో మాల కాలనీకి వెళ్లే దారిలో ఆదివారం ఓ కొండ చిలువ పిల్లిని పట్టుకొని మింగుతుండగా ఓ మహిళ ప్రత్యక్షంగా చూసిన సంఘటన జరిగింది. మహిళ తన ఇంటి పక్కన ఉన్న సీసీ రోడ్‌ వైపు కరివేపాకు కోసం వెళ్తుండగా కొండ చిలువ పిల్లిని పట్టుకున్న ఘటన చూసి భయాదోళనకు లోనైంది. వెంటనే ఆ మహిళ కేకల వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకొని కొండ చిలువ నోట్లో నుంచి పిల్లిని విడిపించారు. పిల్లి అప్పటికే మృతి చెందింది. స్థానికులు కొండ చిలువను సమీపంలో ఉన్న గుట్టల వద్ద వదిలి పెట్టినట్లు తెలిపారు. కొండ చిలువ గ్రామంలో ఇళ్ల మధ్య కనిపించడంతో ప్రజలు భయాందోళనకు లోనవుతున్నారు.

భక్తులతో కిటకిటలాడిన నరసింహుడి సన్నిధి





స్వామివారి దర్శనం కోసం క్యూ లైన్‌లో వేచిఉన్న భక్తులు, శ్రీనివాసాచారి దంపతులను స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ సీనియర్‌ అసిస్టెంట్‌

ధర్మపురి, జూన్‌ 30: ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. సెలవు దినం తోడుగా జేష్ట బహుళ నవమి కావడంవల్ల లక్ష్మీ నరసింహస్వామి, అనుబంధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దూర ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. భక్తులు లక్ష్మీనృసింహ స్వామి, అనుబంధ ఆలయాలకు చేరుకున్నారు. స్వామి దర్శనం క్యూలైన్‌లో నిలబడి ఆలయాల్లోకి ప్రవేశించారు. భక్తులు వివిధ రకాల పూజల టికెట్లు కొనుగోలు చేశారు. అభిషేకాది పూజలు, కుంకుమ అర్చనలు, నిత్య కల్యాణం పూజలు చేయించారు. యమధర్మరాజు ఆలయం వద్ద భక్తులు గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. అందంగా పూలతో స్వామి వారలను అలంకరణ చేశారు. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, సామవేద పండితులు ముత్యాలశర్మ మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు నిత్య పూజలు అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాలు భక్తి గీతాలతో ప్రతిధ్వనించాయి. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్‌, సూపరింటెండెంట్‌ ద్యావళ్ల కిరణ్‌కుమార్‌, ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్‌ అసిస్టెంట్‌ అలువాల శ్రీనివాస్‌, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమణాచారి, నరసింహమూర్తి, వేదపారాయణదారు పాలెపు ప్రవీణ్‌కుమార్‌ శర్మ, అభిషేక్‌ పౌరోహితులు బొజ్జ సంతోష్‌కుమార్‌, సంపత్‌కుమార్‌, రాజగోపాల్‌, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

● మోడల్‌ స్కూల్‌ అడిషనల్‌ డైరెక్టర్‌ పూజలు..

ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర మోడల్‌ స్కూల్‌ అడిషనల్‌ డైరెక్టర్‌ ఎస్‌ శ్రీనివాసాచారి దంపతులు ఆదివారం సందర్శించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం మంగళ వాయిద్యాలు వెంట రాగా వేదపండితులు, అర్చకులు, సిబ్బంది వారికి స్వాగతం పలికారు. అనంతరం స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ముఖ్య అర్చకులు నంబి నరసింహమూర్తి వారిని ఆశీర్వదించారు. ఆలయ సీనియర్‌ అసిస్టెంట్‌ అలువాల శ్రీనివాస్‌ స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం అందించి బహుకరించి వారిని సత్కరించారు. అలాగే ఆయన అనుబంధ ఆలయాలను, అద్దాల మండపాన్ని కూడ సందర్శించారు. అంతకు ముందు యమ ధర్మరాజు ఆలయం వద్ద గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. వారి వెంట మోడల్‌ స్కూల్‌ ప్రిన్సిపాల్స్‌ ముత్యపు బుచ్చన్న, రాజ్‌కుమార్‌, శ్రీనివాస్‌, అర్చకులు నవీన్‌ తదితరులు పాల్గొన్నారు.

● సెల్‌ ఫోన్‌ను భక్తుడికి అప్పగించిన ఉద్యోగి..

ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఒక భక్తుడు సెల్‌ ఫోన్‌ పోగొట్టుకోగా సిబ్బంది వెతికి ఆలయ సీనియర్‌ అసిస్టెంట్‌ అలువాల శ్రీనివాస్‌ ద్వారా ఆదివారం బాధితుడికి అప్పగించారు. నాందేడ్‌కు చెందిన హృదయ్‌నాథ్‌ దూబె స్థానిక లక్ష్మీనరసింహ స్వామి దర్శనం కోసం వచ్చారు. ఉదయం దైవ దర్శనం అనంతరం ఆలయం ఆవరణలో తనకు సంబంధించిన రూ 25,000 విలువ గల సెల్‌ ఫోన్‌ పోగొట్టుకున్నాడు. ఆ సెల్‌ ఫోన్‌ సెక్యూరిటీ సిబ్బందికి అభిషేకం మండపంలో దొరకడం వల్ల విచారణ జరిపి ఆలయ సీనియర్‌ అసిస్టెంట్‌ అలువాల శ్రీనివాస్‌ భక్తుడికి అప్పగించారు. భక్తుడు ఆలయ సిబ్బందితో పాటు సీనియర్‌ అసిస్టెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదకరంగా విద్యుత్‌ ట్రాన్స్‌ఫార్మర్‌



చెక్‌ డ్యాం కట్టపై ఉన్న విద్యుత్‌ ట్రాన్స్‌ఫార్మర్‌

వీణవంక, జూన్‌ 30: మండలంలోని రామ్కృష్ణాపూర్‌లో వాగులో నిర్మించిన చెక్‌ డ్యాం కట్ట గతంలో కురిసిన భారీ వర్షలకు తెగిపోవడంతో కట్ట పూర్తిగా తెగిపోయింది. రానున్నా వర్షకాలం దృష్ట్యా కాంట్రాక్టర్‌ కరకట్ట నిర్మాణం చేపట్టడంతో కట్టకు పక్కనే ఉన్న ట్రాన్స్‌పార్మర్‌ మట్టి పోయడంతో ప్రమాదకరంగా మారింది. ట్రాన్స్‌పార్మర్‌ భూమి లెవల్‌కు ఉండడంతో పశువులకు రైతులకు ప్రమాదకరంగా మారిందని తెలిపారు. రైతులు విద్యుత్‌ అధికారులకు ఫిర్యాదు చేయగా ఇరిగేషన్‌ అధికారుల తప్పిదంతో ప్రమాదకరంగా మారిందని తెలిపారు.

ఇసుక లారీ, ఎక్స్‌కవేటర్‌ పట్టివేత

తిమ్మాపూర్‌, జూన్‌ 30: మండలంలోని కొత్తపల్లి గ్రామం మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా పెట్రోలింగ్‌ పోలీసులు ఒక ఇసుక టిప్పర్‌, జేసిబిని స్వాదినం చేసుకున్నారు. పోలీసులను గమనించిన టిప్పర్‌ డ్రైవర్‌ టిప్పర్‌ను అక్కడే వదిలేసి పారిపోగా టిప్పర్‌ ను జేసిబిని పట్టుకున్నట్లు డ్రైవర్‌ సుంచు హర్షవర్ధన్‌, జేసిబి డ్రైవర్‌ మారపల్లి సాయి కుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎల్‌ఎండి పోలీసులు తెలిపారు.

భక్తుల మనోభావాలను గౌరవించేందుకు చర్యలు

- రాజన్న ఆలయంలో కోడెలు ఎంతో ప్రాముఖ్యం గలవి
- సీఎం ఓఎస్‌డీ వేముల శ్రీనివాస్‌





తిప్పాపూర్‌లోని రాజన్న గోశాలను పరిశీలిస్తున్న సీఎం ఓఎస్‌డీ, ఆలయ గెస్ట్‌హౌస్‌లో అధికారులతో మాట్లాడుతున్న ఓఎస్‌డీ, ప్రభుత్వ విప్‌

వేములవాడ కల్చరల్‌, జూన్‌ 30: వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారికి ఎంతో ప్రేమతో నిజ కోడెలు సమర్పించే భక్తుల మనోభావాలను గౌరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఓఎస్‌డీ వేముల శ్రీనివాస్‌ అన్నారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి తిప్పాపూర్‌ గోశాలను ప్రభుత్వ విప్‌ ఆది శ్రీనివాస్‌తో కలిసి ఆదివారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా గోశాలలోని కోడెల స్థితిగతులను, పచ్చి గడ్డిని, సోయాబీన్‌, పల్లిపిండి, తవుడుతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఓఎస్‌డీ మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో రాజన్న ఆలయంలోని గోశాలను సందర్శించానని అన్నారు. రాజన్న ఆలయానికి భక్తులు సమర్పించే కోడెలు ఎంతో ప్రాముఖ్యత గలవని సీఎం ప్రత్యేకంగా చెప్పడంతోనే సందర్శించినట్టు తెలిపారు. ఇప్పటికే గోశాలను ఎండోమెంట్‌ కమిషనర్‌ విజిట్‌ చేశారని, నాలుగు వందలు ఉండే గోశాలలో 1500 పైగా కోడెలు ఉంటున్నాయని అన్నారు. కొంత అనారోగ్యం కారణంగా కోడెలు మృతి చెందుతున్నాయన్నారు. బురద నీరు లేకుండా సీసీ రోడ్డు నిర్మాణం, కొత్త షెడ్డుల నిర్మాణాల కోసం ఆదేశాలు జారీ అయ్యాయని అన్నారు. గోశాల ఆధునికీకరణ కోసం మరిన్ని నిధులు వెచ్చిస్తున్నామని, కోడెల సంరక్షణ కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గోశాలలోనే కోడెలను రైతులకు అందించేందుకు ప్రయత్నం జరుగుతుందని అన్నారు. గోశాలకు పర్మినెంట్‌గా వైద్యులను, సిబ్బందిని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

● ఆలయ అభివృద్ధికి సీఎం పట్టుదలతో ఉన్నారు..

- ప్రభుత్వ విప్‌ ఆది శ్రీనివాస్‌

రాజన్న ఆలయాభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి పట్టుదలతో ఉన్నారని ప్రభుత్వ విప్‌ ఆది శ్రీనివాస్‌ అన్నారు. ఐదు నెలల క్రితమే రాజన్న ఆలయం, గోశాల అభివృద్ధి కోసం రివ్యూ మీటింగ్‌ ఏర్పాటు చేశామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో గతంలో వెనక్కి వెళ్లిన వీటీడీఏ నిధులు రూ. 20 కోట్లు తిరిగి తెప్పించామన్నారు. ఎన్నికల కోడ్‌తో అభివృద్ధి పనుల్లో ఆలస్యం జరిగిందని అన్నారు. రాజన్న కోడె మొక్కులు చెల్లించుకునే భక్తులు ఆరోగ్యంగా, పాలు మరిచిన, నిర్ణీత వయస్సు నిండిన కోడెలను మాత్రమే సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఈఈ రాజేష్‌, డీఈ రఘునందన్‌, రావేశ్వరావు, ఏఈవో ప్రతాప నవీన్‌, హరికిషన్‌, జయకుమారి, బ్రహ్మన్నగారి శ్రీనివాస్‌, సూపరిండెంట్‌లు సిరిగిరి శ్రీరాములు, తిరుపతిరావు, నటరాజ్‌, నాగుల మహేష్‌, ఎడ్ల శివసాయి తదితరులు ఉన్నారు.

● రాజన్నను దర్శించుకున్న సీఎం ఓఎస్‌డీ

వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారిని సీఎం ఓఎస్‌డీ వేముల శ్రీనివాస్‌ ఆదివారం దర్శించుకున్నారు. రాజన్న దర్శనానికి వచ్చిన ఆయన ప్రభుత్వ విప్‌ ఆది శ్రీనివాస్‌తో కలిసి రాజన్న ఆలయానికి విచ్చేయగా ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. రాజన్న ప్రత్యేక పూజలో పాల్గొన్న అనంతరం స్వామి వారి మండపంలో అర్చకులు ఆశీర్వచనం గావించగా ఆలయ ఈవో రామకృష్ణ రాజన్న ప్రసాదాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

మాజీ ఎమ్మెల్యే రవిశంకర్



చెక్ అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

కొడిమ్యాల, జూన్ 30 : కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారు. మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన చిర్ర బాణయ్య కొద్ది నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయనకు టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో ఆదివారం పార్టీ నుంచి మంజూరైన ప్రమాద బీమా రెండు లక్షల రూపాయల చెక్‌ను మృతుడి కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కన్న బిడ్డల్లా చూసుకుంటుందన్నారు. నిత్యం ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణారావు, తిర్మాలాపూర్ సింగిల్ విండో చైర్మన్ రాజేందర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, రాష్ట్ర నాయకులు మహిపాల్‌రావు, మండల నాయకులు లక్ష్మారెడ్డి, సాగర్‌రావు, సల్మాన్, స్వామి, ప్రభుదాస్, శరత్, పవన్, పోచయ్య, మల్లయ్య, నర్సయ్య ఉన్నారు.

సాగు భూములకే రైతు భరోసా అందించాలి



మల్యాల మండలం పోతారంలో మాట్లాడుతున్న చైర్మన్

మల్యాల, జూన్ 30: పంటలు సాగు చేసే భూములకే రైతు భరోసా కింద పంట పెట్టుబడి సాయం అందించాలని పోతారం సింగిల్‌విండో చైర్మన్ సాగర్‌రావు అన్నారు. మండలంలోని పోతారం, మల్యాల, నూకపల్లి సింగిల్‌విండోల పరిధిలోని రైతులతో ఆయా గ్రామాల్లో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రైతుబరోసా సాయం కోసం రైతుల అభిప్రాయాలను తీసుకున్నారు. పోతారంలో జరిగిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ పెట్టుబడి సాయంను ఎకరాకు రూ.10వేల చొప్పున పది ఎకరాల వరకు అందించాలని పేర్కొన్నారు. కాగా ఆయా సంఘాల పరిధిలో మెజార్టీ రైతులు అయిదు నుంచి పది ఎకరాల వరకు పెట్టుబడి సాయం అందించాలని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో చైర్మన్లు రాంలింగారెడ్డి, మధుసూధన్ రావు సీఈవోలు మిట్టపల్లి గోవర్ధన్, గంగాధర్, అనిల్‌రెడ్డి డైరెక్టర్లతో పాటు అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రాయికల్, జూన్ 30: రాయికల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిసత్ ఉన్నత పాఠశాలలో 1993-94లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. రాయికల్ పట్టణంలోని ఆర్ ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఈ సమ్మేళనంలో విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అలాగే తమతో పాటు చదువుకుని మృతి చెందిన తమ మిత్రులకు నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కడకుంట్ల జగదీశ్వర్, ఇందూరి గంగాధర్, బోగ రాము, వాసం దిలీప్, తాటిపాముల శేఖర్, సురతాని భాగ్యలక్ష్మి, వాసాల శ్రీధర్, వీరబత్తిని లక్ష్మణ్, తిరుపతి, పారిపెల్లి శ్రావణ్, పవన్ కుమార్, తీగుల్ల రాంరెడ్డి, సుధాకర్, నరేందర్ రెడ్డి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మాజీ మంత్రి రాజేశం గౌడ్ పరామర్శ

జగిత్యాల, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రిటైర్డు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం సతీమణి పద్మావతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులు నారాయణ, అభినయి, సోని, శర్వారీలను కలిసి పరామర్శించడంతో పాటు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జీఆర్ దేశాయ్, నాయకులు కిషన్ పాల్గొన్నారు.

పురస్కారాలు అందుకున్న కళాకారులు

మల్యాల, జూన్ 30: తెలుగు వెలుగు సాహితి వేదిక మహానంది జాతీయ పురస్కారాలను మల్యాలకు చెందిన శ్రీభక్త మార్కండేయ నాటక కళామండలి సభ్యులు అందుకున్నారు. ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కళాకారులు బండారి అశోక్, కుసుమ గణేష్, రాగుల రవీంధర్, పన్నాటి సంతోష్‌కుమార్, భోగ పురుషోత్తం, కొక్కుల సుధాకర్, బొద్దుల మహేందర్, దాసరి గంగారాం, గుమ్మడి మల్లేశం, బాలే శ్రీనివాస్ రాగుల సురేష్, గుర్రం మనస్వినికి చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్ తదితరులు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా కళాకారులను సత్కరించగా కళలను మరింత ప్రోత్సహించడానికే పురస్కారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే క్రిమినల్ కేసులు

వేములవాడ టౌన్, జూన్ 30: మైనర్లు వాహనాలు నడిపితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, మైనర్ల బాధ్యత తల్లిదండ్రులే వహించాలని డీఎస్పీ నాగేంద్ర చారి అన్నారు. వేములవాడ పట్టణంలోని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ 103, విత్ ఔట్ డ్రైవింగ్ లైసెన్స్ 194, సెల్‌ఫోన్ డ్రైవ్ 156, విత్ ఔట్ నెంబర్ ప్లేట్ 241, డ్రంక్ అండ్ డ్రైవ్ 124, విత్ ఔట్ హెల్మెట్ 280 కేసులు నమోదు చేశామని అన్నారు. నెంబర్ ప్లేట్ ట్యాపరింగ్ చేసిన, సగం నెంబర్ ప్లేట్ కలిగి ఉన్న వాహనదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే, మీ ప్రాణాల తోపాటు ఇతరుల ప్రాణాలు సైతం ప్రమాదంలో పడుతాయని అన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే మైనర్లతోపాటు వాహనాల యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకపోవడం, నెంబర్‌ప్లేట్ ట్యాపరింగ్ చేయడం, సగం నెంబర్ ప్లేట్ కలిగి ఉండడం చేయడం చట్టరిత్యా నేరమన్నారు.

మొక్కలు నాటిన బీజేపీ నాయకుడు

కొడిమ్యాల, జూన్ 30 : డా.. శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఆది వారం మండల కేంద్రంలో బీజేపీ నాయకుడు బోగ రాకేష్ మొక్కలు నాటారు. చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని ప్రతి బూతులో మొక్కలు నాటె కార్యక్రమాన్ని చెపట్టినట్లు ఆయన తెలిపారు.

వివాదానికి దారి తీస్తున్న సబ్‌స్టేషన్ నిర్మాణం

● అర్బన్ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంపై సర్వత్రా నిరసన

● నిర్మాణ మ్యాప్ చూపించని అధికారులు

ధర్మపురి, జూన్ 30: ధర్మపురి పట్టణంలోని చింతామణి చెరువు వద్ద నూతనంగా నిర్మించే అర్బన్ విద్యుత్ సబ్‌స్టేషన్ పట్ల సర్వత్రా నిరసన వ్యక్తం అవుతోంది. పట్టణంలో విద్యుత్ లోవోల్టేజీ నివారణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ అర్బన్ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయించారు. ఇందుకు రూ 1.97 కోట్లు నిధుల చే సబ్‌స్టేషన్ నిర్మాణ పనుల కోసం ఆగస్టు 2న శంకుస్థాపన చేశారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణానికి మొదట స్థలం ఎంపిక విషయంలో కొంత జాప్యం జరిగింది. ఎన్నికలు సమీపిస్తుండగా కొందరు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకుల సూచన మేరకు చింతామణి చెరువు వద్ద పీపరీస్ స్థలాన్ని ఎంపిక చేశారు. వెంటనే సబ్‌స్టేషన్ కోసం పనులు ప్రారంభించేందుకు అధికారులు ముందుకు వచ్చారు. సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను పక్కనే గల టీటీడీ కళ్యాణ మండపాన్ని ఆనుకుని కొంత స్థలంలో నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. ఆ సమయంలో కొందరు సబ్‌స్టేషన్ విషయమై అభ్యంతరం కూడా వ్యక్తం చేశారు. దీంతో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు బ్రేక్ పడింది. అనంతరం ఎన్నికలు సమీపించడం బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోవడమూ జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తిరిగి కంట్రాక్టర్ పనులు ప్రారంభించేందుకు ముందుకు వచ్చారు. దీంతో ట్రాన్స్‌కో కన్‌స్ట్రక్షన్ అధికారులు వచ్చి మొత్తం స్థలంలో కొలతలు తీసి పనులు చేపట్టాలని కంట్రాక్టర్‌కు తెలిపారు. ఈ స్థలంలో రెండు రోజుల క్రితం పక్కనే గల సైడ్ డ్రైనేజీలో సిమెంట్ పైపులు వేసి ఆ స్థలం లోకి వెళ్లేందుకు రహదారి కూడా చేశారు. తాజాగా ఒక బోర్‌వెల్ వేసి పనులు ప్రారంభించేందుకు ముందుకు వచ్చారు.



సబ్ స్టేషన్ కోసం ఎంపిక చేసిన స్థలంలో బోర్ వెల్ వేస్తున్న దృశ్యం

సబ్‌స్టేషన్ మ్యాప్ చూపించని అధికారులు

చింతామణి చెరువు శిఖం స్థలంలో నిర్మించే అర్బన్ విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం రూపొందించిన మ్యాప్‌ను ట్రాన్స్‌కో కన్‌స్ట్రక్షన్ అధికారులు చూపించడం లేదు. దీంతో చుట్టు పక్కనే ఉన్న అనేక మంది ప్రజలు తీవ్ర భయాందోళనకు గురువుతున్నారు. సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టే స్థలానికి పదుల మీటర్ల దూరంలో ప్రభుత్వ బాలుర వసతి గృహం, వీర మజిల్ పవర్ జిమ్, టీటీడీ కళ్యాణ మండపం, నాయీబ్రాహ్మణుల షాపులు, లైబ్రేరీ, చింతామణి చెరువు వాక్ ట్రాక్, చిన్న పిల్లల పార్క్, ఆసుపత్రి, థియేటర్, కొన్ని నివాస గృహాలు ఉన్నాయి. సబ్‌స్టేషన్ నిర్మాణం జరిగితే ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయోనని ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గతంలో ఈ స్థలాన్ని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, సంగీత నిలయం కోసం ఇవ్వాలని నిర్ణయించారు. తాజాగా ఈ స్థలంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులు నిర్ణయించడం పట్ల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయమై ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంది

బండారి లక్ష్మణ్, ధర్మపురి అసెంబ్లీ కో కన్వీనర్



ధర్మపురి పట్టణంలో నిర్మించే అర్బన్ విద్యుత్ సబ్‌స్టేషన్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంది. పట్టణ నడి బొడ్డున కాకుండా విద్యుత్ సబ్‌స్టేషన్ వేరే చోటికి మార్చాలి. కేవలం పది మీటర్ల దూరం ఉన్న వారందరు భయాందోళన చెందుతున్నారు. ఈ స్థలాన్ని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు గాకుండ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, సంగీత నిలయానికి కే టాయించి పెన్షన్‌దారులు, కళాకారులకు ప్రోత్సాహం అందించాలి.

నివాస గృహాల మధ్య సబ్‌స్టేషన్ సరికాదు

కస్తూరి రాజన్న, వ్యాపారి, ధర్మపురి



ధర్మపురి పట్టణంలోని చింతామణి చెరువు వద్ద పీపరీస్ స్థలంలో అర్బన్ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టడం సరికాదు. ఈ స్థలం చుట్టు అనేక మంది జీవనం కొనసాగిస్తున్నారు. పట్టన నడి బొడ్డున నిర్మించే ఈ స్థలంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వెంటనే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వేరే స్థలం చూసి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టాలి.

లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తరించాలి

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్‌పల్లిలో జ్యోతి ప్రజ్వాల చేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి, జూన్, 30 : మెట్‌పల్లి లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా చేపట్టాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సం జయ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కోదండ రామాలయంలో లయన్స్ క్లబ్ 16వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వాల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెట్‌పల్లి లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా ఇల్లెందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గుండా రాకేష్, కోశాధికారిగా నాంపల్లి వేణుగోపాల్, జోన్ చైర్మన్‌గా గడ్డం శంకర్‌రెడ్డిలచే సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ మొర బద్రేశం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ లయన్స్ క్లబ్ విద్య, వైద్యం, సామాజిక సేవలు చేయడం ఆదర్శ నీయమని, గ్రామాల్లో సైతం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయించడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు నోట్ బుక్స్, దుస్తువులు, ప్లేట్లు, పంపిణీ, రోడ్డు పక్కన ఉండే వారికి దుప్పట్లు అందజేయడం, అన్నదానం చేయడం అభినందనీయమన్నరు. లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు దాతలను చైతన్య పరిచి సమాజ హితం కోసం సేవా కార్యక్రమాలను విస్తరించాలన్నారు. లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. సేవా కార్యక్రమలతో నిరు పేదలు సంతోషం వ్యక్తం చేసినప్పుడే సేవాతత్పరతకు సార్ధకత చేకూరు తుందని డిస్టిక్ సెకండ్ వైస్ గవర్నర్ మోరం బద్రేశం పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ను సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆర్ సీ ప్రవీణ్, శ్రీకాంత్‌రెడ్డి, వాలేటి శ్రీనివాస్‌రావు, ఇరుకుల ఆనంద్, జెర్సీ గడ్డం శంకరెడ్డి, గుంటుక ప్రకాష్, వడ్డేపల్లి శ్రీనివాస్, మహాజన్ నరసింహులు, చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, గంగుల మురళి, ప్రోహర్ తుకారాం, గంగజీవన్, రాకేష్, ఆంజనేయులు, భాస్కర్, శ్రీనివాస్, రాజుకుమార్, ప్రసాద్‌గౌడ్, జగదీశ్వర్, రమేష్, శ్రీనివాస్‌రావు, సభ్యులు పాల్గొన్నారు.

పదవీ వరమణ సహజం

మల్యాల, జూన్ 30: ఉద్యోగులకు పదవి వరమణ సహజమని అయితే ఉద్యోగిగా అందించిన ఉత్తమ సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని మల్యాల సింగిల్‌విండో చైర్మన్ ముత్యాల రాంలింగారెడ్డి అన్నారు. విండో సీఈవో మిట్టపెల్లి గోవర్ధన్ ఆదివారం పదవి విరమణ చేయగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ 36 ఏళ్లగా ఆయన రైతులకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు కాటిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బట్టు విజయ్, తాటిపాముల జగదీశ్వర్, గడ్డం రాజేశం, ఆకుల నగేష్, యాల్ల మల్లారెడ్డి తాజా మాజీ సర్పంచ్ మిట్టపెల్లి సుదర్శన్, మాజీ చైర్మన్ అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి విండో సిబ్బంది తదితరులు పాల్గొని గోవర్ధన్‌ను ఘనంగా సన్మానించారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

పెగడపల్లి, జూన్ 30 : ప్రతి ఉద్యోగికి తమ పదవీ కాలంలో ఎప్పటికైనా పదవీ విరమణ తప్పనిసరి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోళి మ. దుసూదన్ రెడ్డి పదవీ విరమణ సన్మాన మహోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నేతలు, మండల ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొని 37 సంవత్సరాలుగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా, మండల ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆనందరావు, నరహరి లక్ష్మారెడ్డి, సుంకరి రవి, మునీందర్, ప్రశాంత్ కుమార్, సత్యనారాయణరెడ్డి, అంజారెడ్డి, అశోక్ రెడ్డి, రమేష్, మనోజ్ పాల్గొన్నారు.

దేశానికి సేవ చేయడంలో యుతవ ముందుడాలి

మెట్‌పల్లి రూరల్, జూన్, 3 : దేశానికి సేవ చేయ డంలో యువత ముందుకొచ్చి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని సేవా భారతి అధ్యక్షుడు గాజంగి రాజమల్లయ్య అన్నారు. మండలంలోని వేంపేట గ్రామానికి చెందిన పాటుకూరి సాగర్ ఆర్మీలో ఉద్యోగం సాధించడంతో ఆది వారం సేవా భారతి ఆధ్వర్యంలో శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత నేటి సమాజంలో పేడ దారిన పడకుండా లక్ష్యంతో మంచి భవిష్యత్‌కు రూపకల్ప చేసుకోని సాధించుకోవాలన్నారు. మాతృభూమి కోసం ప్రయాణం కొనసాగిస్తున్న గ్రామానికి చెందిన సాగర్‌ను ఆదర్శంగా తీసుకోని యువత మంచి స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి సభ్యులు గాజంగి జయకృష్ణ, ధర్మరాజు, రామస్వామి, వినోద్, మహేందర్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

మల్యాల, జూన్ 30: నేడు జగిత్యాలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్న సందర్భంగా నిర్వహించనున్న బీఆర్ఎస్ జిల్లా స్థాయి సమావేశంకు పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంత చేయాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ కోరారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

కొడిమ్యాల : జూలై 1న సోమవారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అధ్యక్షతన నిర్వహిస్తున్న బీఆర్ఎస్ సమావేశం విజయవంత చేయా లని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పులి వెంకటేష్‌గౌడ్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు సీనియర్ నాయకుడు పునుగోటి కృష్ణారావు కోరారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెజిడెంట్ కేటీఆర్ వస్తున్నట్లు తెలిపారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గాన కోకిల కళానికేతన్ అధ్యక్షుడిగా రవి కుమార్

జగిత్యాల, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల గాన కోకిల కళానికేతన్ సంస్థ అధ్యక్షుడిగా మాన్యం రవి కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల రవిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన మున్సిపల్ టౌన్ హాలులో నూతన కార్యవర్గం ఎన్నికను ఏకగ్రీవంగా నిర్వహించారు. ఉపాధ్యక్షునిగా జంగిలి గోపి, కోశాధికారిగా కోల రమేశ్, సంయుక్త కార్యదర్శిగా కంటాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మచ్చ రవీందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

ఎల్‌వోసీ అందజేత

గంభీరావుపేట, జూన్ 30 : గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన శిరీష అనే బాలిక వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2.50 లక్షలు ఎల్‌వోసీని ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. శిరీష అనారోగ్యంతో బాధపడుతుండడంతో కాంగ్రెస్ మం డల అధ్యక్షుడు హమీద్ సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో సీఎం సహాయ నిధి నుంచి బాలిక వైద్యం ఖర్చులకోసం రూ.2.50 లక్షలు మంజూరు చేయించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పాపగారి రాజుగౌడ్, నాయకులు జంగం రాజులు ఎడబోయిన ప్రభాకర్, నస్రతుల్లా, శేఖర్, లచ్చయ్య ఓరుగంటి నరసింహులు స్వామి, గణేష్, ఎలక రాజు, నాంపల్లి తదితరులు ఉన్నారు

అంగన్‌వాడీ 'గుడ్డు'లో కోడిపిల్ల

కోరుట్ల, జూన్ 30 : పట్టణంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో పంపిణీ చేసిన కోడిగుడ్డులో కోడిపిల్ల కనిపించిన ఘటన కలకలం సృష్టించింది. ఆకుల మన్విత అనే చిన్నారికి కేంద్రంలోని టీచర్ అందించిన గుడ్డును చిన్నారి తల్లి ఆదివారం ఉడికించేందుకు సిద్ధమైంది. బరువు తక్కువగా ఉందని గమనించి విప్పి చూడగా అందులో కోడిపిల్ల కనిపించడంతో చిన్నారి తల్లి అవాక్కయింది. కాగా అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకం కోడిగుడ్లు సరఫరా చేస్తున్నారని ఇటీవల ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో గుడ్డులో కోడిపిల్ల కనిపించడం చర్చనీయాంశమైంది.

రక్తదాన శిబిరం

రుద్రంగి, జూన్30 : రుద్రంగి మండల కేంద్రంలో రుద్రంగి బ్లడ్ డోనర్స్, సిరిసిల్ల సివిల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో మండలానికి చెందిన యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రుద్రంగి బ్లడ్ డోనర్స్ సభ్యులు మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు రక్తం దొరకడం లేదన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానంతో ఒకరి ప్రాణం నిలపవచ్చని అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద పల్లె దవాఖానాలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 50 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారని తెలిపారు.

మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలి

చందుర్తి, జూన్ 30: చందుర్తి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డును ఏర్పాటు చేయాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను రామన్నపేట ఎంపీటీసీ వేల్పుల వనజ-దేవస్వామి ఆదివా రం కోరారు. చందుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావే శానికి హాజరైన ఆది శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. యార్డును ఏర్పాటు చేస్తే రైతులకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికే పోటీలు

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మహర్షి



విజేతలకు సర్టిపికెట్లను అందజేస్తున్న జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మహర్షి

మెట్‌పల్లి, జూన్, 30 : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడాని కోసమే పోటీలను నిర్వహించినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మహర్షి అన్నారు. ఆదివారం పట్టణంలోని మినీ అంబేద్కర్ స్టేడియంలో అండర్ 12 క్రీడ పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డితో కలిసి సర్టిపికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడానికి రాష్ట్రంలో పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. చిన్నతనం నుంచి క్రీడల పట్ల మక్కువ ఉన్న చిన్నారులు ఆటలు ఆడే వారుకి క్రీడల్లో మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. మెట్‌పల్లిలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులను ఈ నెల 7న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ కోశాధికారి బైక్‌యేని కొమరయ్య, ఉపాధ్యక్షుడు గజల్లి రాం దాస్, ఎడ్లపురం అంజయ్య, కార్తీక్, శంకర్, క్రీడా ఉపాధ్యాయులు రాజశేఖర్, భవాని, ప్రశాంత్, కొమురయ్య, శ్రీలత, గంగాధర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

కలికోటలో అంగన్‌వాడీ కేంద్రం మూత

● టీచర్ రాజీనామా, ఆయా పోస్టు ఖాళీ

● డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వాల ఆలక్ష్యం



కలికోటలో మూతపడ్డ అంగన్‌వాడీ కేంద్రం


కథలాపూర్, జూన్ 30 : చిన్నారులకు పౌష్టికాహారం అందించి బలవర్ధకంగా మార్చాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలు ప్రభుత్వాల వైఫల్యాల కారణంగా మూత పడే పరిస్థితికి చేరుకుంది. ఏళ్ల తరబడి ఖాళీలను భర్తీ చేయక పోవడం వల్ల కేంద్రాల నిర్వాహణ అస్తవ్యస్తంగా మారింది. టీచర్లు, ఆయాలను నియమించడంలో జరుగుతున్న ఆలక్ష్యం కారణంగా నిర్దేశిత లక్ష్యం నెరవేరడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. నెల రోజులుగా మండలంలోని కలికోటలో అంగన్‌వాడీ కేంద్రం మూత పడ్డ పరిస్థితే అందుకు నిదర్శనంగా నిలుస్తోంది.

● మారుమూల పల్లెల పట్ల నిర్లక్ష్యం

చిన్నారుల ఎదుగుదల, బరువు, ఆరోగ్యం బాగుండాలనే లక్ష్యంతో మహిళ గర్భం దాల్చిన నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులకు పోషక విలువలు ఉన్న ఆహారం అందించడంతో పాటు ప్రీ స్కూల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కలికోటలో ఒకే అంగన్‌వాడీ కేంద్రం ఉండగా సుమారు 30 మంది చిన్నారులు పౌష్టికాహారం పొందుతున్నారు. అయితే ఇక్కడ టీచర్‌గా పనిచేసిన హేమలత అనారోగ్య కారణాల వల్ల ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఈ కేంద్రంలో ఆయా లేక పోస్టు ఖాళీగా ఉండడంతో ఇన్నాళ్లు టీచర్‌పై అదనపు భార పడింది. ప్రస్తుతం రెండు పోస్టులు ఖాళీ కావడం వల్ల గిరిజన తండా టీచర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. చిన్నారులకు సరుకులు అందిస్తున్నప్పటికీ ప్రీ స్కూల్ నిర్వాహణ కష్టంగా మారింది. దీంతో కేంద్రాన్ని విధిలేని పరిస్థితుల్లో మూసి వేయాల్సి వచ్చింది. కొంత కాలం స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఆయా, టీచర్‌ను ప్రైవేట్‌గా ఏర్పాటు చేసి నడిపినప్పటికీ వేతనాల చెల్లింపు సక్రమంగా లేకపోవడం వల్ల అర్థాంతరంగా పనులకు రావడం మానేశారు.

● ఖాళీలను భర్తీ చేసి. డిమాండ్లు పరిష్కరించాలి

సునిత, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ సంఘ అధ్యక్షురాలు



మండలంలో 13 ఆయా పోస్టులు, 3 టీచర్ పోస్టులు ఏళ్ల నుంచి ఖాళీగానే ఉంటున్నాయి. ఎన్నిసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నా సమస్యను పరిష్కరించడం లేదు, 65 ఏళ్ల రిటైర్‌మెంట్‌కు టీచర్‌కు రు. 5 లక్షలు, ఆయాకు రు. 2.5 లక్షల గ్రాట్యుటీ అందించాలి. కేంద్రాలు మూత పడే పరిస్థితికి ప్రభుత్వాలే కారణం.

● రెండేళ్లుగా ఆయా లేక అదనపు భారం

ముత్యాల స్వరూప, తాండ్ర్యాల అంగన్‌వాడీ టీచర్



తాండ్ర్యాల వడ్డెర కాలనీ కేంద్రంలో రెండు సంవత్సరాల కిందట ఆయా వయోభారంతో రాజీనామా చేయగా ఆ భారమంతా నాపైనే పడింది. గర్భిణులు, బాలింతలకు కోడిగుడ్లు, ఇళ్లకు బాలామృతం పంపిణీ చేయడం కష్టంగా ఉంది. ప్రీ స్కూల్ నిర్వహించడం కొంత ఇబ్బందిగా మారింది. ఆయాను నియమిస్తే చిన్నారులకు న్యాయం జరుగుతుంది.